**CENTRE FOR DISTANCE EDUCATION**
**POTTI SREERAMULU TELUGU UNIVERSITY**
*Public Gardens*, **HYDERABAD – 500 004**
**PH. 040-23241923** Website: www.teluguuniversity.ac.in.

**Prof. C. Murali Krishna**
Director I/C


---

Date: 15.9.2020

# ATTENTION

Backlog Students of M.A. Communication and Journalism (I & IInd year), 2019-20 Batch Students of P.G. Diploma in T.V. Journalism are hereby informed to submit their assignments and CD's on or before 31st October 2020. The Details are given Below.

**Director** I/c

## 2019–20 పి.జి. డిప్లమా ఇన్ టెలివిజన్ జర్నలిజం విద్యార్థులకు సూచనలు

## పేపర్ –V :: డాక్యుమెంటరీ నిర్మాణం :: మౌలికాంశాలు, సూచనలు

1.0. **నిర్వచనం :** వాస్తవిక ఇతివృత్తానికి సృజనాత్మక దృశ్య రూపకల్పన. చారిత్రక ఘట్టాలు, సమకాలీన పరిణామాలు, సంస్కృతులకు సాధికారిక రూపమివ్వడానికి డాక్యుమెంటరీగా అభివర్ణించవచ్చు.

2.0. **ఉద్దేశం / లక్ష్యం :** ఒక సంఘటన, పరిణామం, చరిత్ర గతిని మలుపు తిప్పిన సంఘటనలు, వ్యక్తుల జీవితాలను ప్రతిబింబించడం ద్వారా ఆయా అంశాలకు శాశ్వత స్థానం కల్పించడం. ఒక ఆలోచన రేకెత్తించడం, దార్శనిక మార్గాన్ని నిర్దేశించడం, చారిత్రక పరిణామాల పూర్వాపరాలపై లోతైన అవగాహన కల్పించడం.

3.0. **నేపథ్యం :** ఎన్నెన్నో సంఘటనలు నిరంతరం సాగిపోతూ ఉంటాయి. దానికి ప్రేరకులుగా, సారథులుగా కార్యకర్తలుగా ఎందరెందరో భాగస్వామ్యం వహిస్తూ ఉంటారు. గతం నుంచి ఎంతో కొంత నేర్చుకొని భవిష్యత్తుకు బాటలు వేయడం, పూర్వ పరిణామాల నుంచి పాఠాలు నేర్చుకొని వర్తమానాన్ని తీర్చిదిద్దుకోవడం, మహోన్నత వ్యక్తల నుంచి స్ఫూర్తిని పొంది సమున్నత భవిత దిశలో ప్రస్తానించడం మానవ అవసరం. ఇందుకు కల్పిత, ఊహాజనితమైన అంశాలకంటే చరిత్రలో జరిగిన, జరుగుతున్న సంఘటనలు ఎంతో కీలకం. ఈ అవసరం నేపథ్యంలోనే డాక్యుమెంటరీ అన్న ఆలోచన ఆవిర్భవించింది. రెండో ప్రపంచ యుద్ధం, పారిశ్రామిక విప్లవం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల ఆవిర్భావాల పరిణామ క్రమంలో 1930 ప్రాంతాల నుంచి డాక్యుమెంటరీ అన్న పదానికి ప్రపంచ వ్యాప్తంగా విస్తృత ప్రాచుర్యం లభించింది. యధార్థ అంశాలను శాశ్వత స్మృతిపథంలో నిలిపేందుకు రికార్డు చేయాల్సిన అవసరాన్ని గుర్తించడమే డాక్యుమెంటరీల నిర్మాణానికి భూమికగా చెప్పుకోవాలి.

4.0. **డాక్యుమెంటరీలను స్థూలంగా మూడు వర్గాలుగా విభజించాలి.**

4.1. **విషయాధారిత డాక్యుమెంటరీలు** : చారిత్రక పరిణామాలు, వర్తమాన సంఘటనలు, సమాజాన్ని ప్రభావితం చేసే అంశాలు. వీటి ఆధారంగా తీసే డాక్యుమెంటరీలు ప్రథమ వర్గానికి చెందుతాయి.

4.2. **సాధారణ /కథావాహిక / జీవనశైలి డాక్యుమెంటరీలు** : వీటినే ఫీచర్స్ డాక్యుమెంటరీలుగా కూడా పిలుస్తారు. సంస్కృతి, భౌగోళిక, కళారూపాలకు సంబంధించిన అంశాలపై సమగ్ర అవగాహన కల్పించడానికి వీటిని నిర్మిస్తారు.

4.3. **అభికల్పిత డాక్యుమెంటరీలు** : చారిత్రక వ్యక్తులు, సంఘటనల ప్రాధాన్యాన్ని తెలిపేందుకు పాత్రధారులను ఎంపిక చేసి వారితో అభినయింపచేయడం ద్వారా ఆయా ఘట్టాలకు, జీవితాలకు శాశ్వత రూపమివ్వడం ఈ డాక్యుమెంటరీల్లో కనిపిస్తుంది. వీటిని డాక్యుడ్రామా అంటారు. నాటకీయత, ప్రేక్షకాసక్తి కూడా ఇందులో ఎక్కువగా చోటు చేసుకుంటుంది. స్థూలంగా పైన చెప్పిన వర్గాలే అయినప్పటికీ వస్తు వైవిధ్యం ఆధారంగా సూక్ష్మంగా మరింత విభజన కూడా డాక్యుమెంటరీల రూపకల్పనలో మనం చూడవచ్చు.

4.4. **కళలు, సంస్కృతి** : కూచిపూడి, భరతనాట్యం, కథక్, తప్పెటగుళ్ళు, యక్షగానాలు వంటి అంశాలపై సాధికార దృశ్య సంకలనం. ఆయా కళల పుట్టు పూర్వోత్తరాలు, నేటి పరిస్థితి, ఆయా కళలకు లభిస్తున్న ఆదరణ. దీన స్థితి వంటి అంశాలన్నీ డాక్యుమెంటరీలో భాగమవుతాయి. ప్రజల అలవాట్లు, అభిరుచులు, నడవడి, తరతరాలుగా కొనసాగుతూ వస్తున్న సంప్రదాయాల వంటివన్నీ సాంస్కృతిపరమైన డాక్యుమెంటరీల్లో భాగంగా ఉంటాయి.

4.5. **జీవన చిత్రణ** : లైఫ్ స్టైల్ డాక్యుమెంటరీలు ఈ రోజుల్లో ఎక్కువ ఆదరణ పొందుతున్నాయి. ఫ్యాషన్ లు, మోడలింగ్, అత్యంత ఖరీదైన హోటళ్ళు, విలాసవంతమైన జీవితం వంటి అంశాలను ప్రాతిపదికగా చేసుకొంటూ వీటిని నిర్మిస్తుంటారు.

4.6. **ఉదాత్త చరిత్రలు** : మహనీయుల జీవితాల్లోని ప్రధాన ఘట్టాలకు, వారి జీవిత చరిత్రలకు అద్దం పట్టే బయోగ్రఫీ డాక్యుమెంటరీలు ఈ కోవలోకి వస్తాయి. మహాత్మాగాంధీ, నెహ్రూ, ధీరూభాయి అంబానీ, ఇన్ఫోసిస్ నారాయణమూర్తి, అబ్రహం లింకన్ ఇలా....

4.7. **క్రీడలు** : ఒలింపిక్ గేమ్స్, ఆసియన్ గేమ్స్, క్రికెట్ ప్రపంచ కప్ లు, వివిధ క్రీడాంశాలు, వాటి పుట్టుక, ఏయే సందర్భాల్లో అత్యంత ప్రాచుర్యం తెచ్చున్నాయి వంటి అంశాలతో కూడిన డాక్యుమెంటరీలు.

4.8. **సాంకేతిక పరిజ్ఞానం:** జీవితంలో టెక్నాలజీ తెచ్చిన, తెస్తున్న మార్పులు. రోబో ఇంటి పనిమనిషికి మారుగా ప్రత్యామ్నాయం కానుందా? వంటి అనేక అంశాలపై డాక్యుమెంటరీలు చేయవచ్చు.

4.9. **పర్యావరణం** : గ్లోబల్ వార్మింగ్, కాలుష్యం, క్షీణించిపోతున్న జంతు, వృక్షజాతులు వీటిపై డాక్యుమెంటరీల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించవచ్చు.

4.10. **హాస్యం** : ఇప్పుడు జరుగుతున్న సంఘటనలు, లేదా గతంలో సాగిన సంఘటనల ఆధారంగా కల్పించే హాస్యపు డాక్యుమెంటరీలు, టివీ వచ్చిన తర్వాత ఇంటింట్లో నడుస్తున్న డ్రామా, నాటకీయత, ఒకే ఇంట్లో వేర్వేరు ఛానళ్ళు చూసేందుకు పోటీ పడే తీరు. రిమోట్ కోసం సాగే పోరు వంటి ఘట్టాలు ప్రాతిపదికగా చేసుకొంటూ హాస్యంతో కూడా డాక్యుమెంటరీలు రూపకల్పన చేయవచ్చు.

4.11. **మాదక ద్రవ్యాలు** : మాదక ద్రవ్యాలు, యువతపై చూపుతున్న దుష్ప్రభావం, జాతి నిర్వీర్యమైపోతున్న తీరు వంటి అంశాలు ఇక్కడ ముడిసరుకు.

4.12. **మతం** : కుంభమేళాలు, బ్రహ్మోత్సవాలు, పర్వదినాలు, జాతరలు, తీర్థాలు, మానస సరోవర, అమర్‌నాథ్ యాత్రలు వంటివన్నీ ఈ విభాగంలోకి వస్తాయి.

4.13. **ఆరోగ్యం** : వివిధ రకాల రుగ్మతలు, అందుకు దారితీస్తున్న కారణాలు, నిరోధ, నివారక చర్యలు వంటి విభాగానికి చెందిన డాక్యుమెంటరీలు

4.14. **చరిత్ర :** భారత స్వాతంత్ర్య సంగ్రామం, తెలంగాణ, ఆంధ్ర ఉద్యమాలు, రజాకార్ల వ్యతిరేక పోరాటం వంటివన్నీ.

4.15. **విజ్ఞానం :** ఆధునిక విజ్ఞాన శాస్త్ర ఫలితాలు, ప్రజా ప్రయోజనం వంటివి. పర్యాటకం: ఆహ్లాదం, ఆనందం పంచే ప్రదేశాలు అక్కడ కనిపించే అందమైన దృశ్యాలు. కాలక్షేప వివరాలు వంటి డాక్యుమెంటరీలు.

4.16. **ఆర్థికం :** ప్రపంచ ఆర్థిక పరిస్థితులు, స్టాక్ ఎక్స్చేంజిలు, బ్యాంకులు ఆవిర్భావం తద్వారా వచ్చిన మార్పులు, ఆర్థిక సంస్కరణల ఫలితాల ప్రభావం వంటివి.

4.17. **కుట్రలు :** సైనిక కుట్రతో పాకిస్తాన్లో ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని కూలదోసి సైన్యం అధికారం చేజిక్కించుకోవడం, అమెరికాలో దాడులకు ఆల్ ఖైదా కుట్ర చేయడం, రాజీవ్ హత్యకు ఎల్టీటీఈ పన్నాగం వంటివి.

4.18. **ప్రకృతి విపత్తులు :** తుపానులు, సునామీలు, భూకంపాలు తదనంతర పరిణామాలు వంటివి.

4.19. **మానవీయ ఘట్టాలు :** వివిధ సందర్భాల్లో సాటి మనిషిని లేదా జీవిని ఆదుకోవడానికి సాగే, సాగుతున్న ప్రయత్నాలు, చరిత్రలో ముద్ర వేసున్న మానవీయ ఘట్టాలు, మరో జీవిని కాపాడడం కోసం తన ప్రాణాన్ని సైతం పణంగా పెట్టిన ఉదంతాల వంటివన్నీ ఈ కోవలోకి వస్తాయి.

4.20. **అశాస్త్రీయ విషయాలు, మూఢనమ్మకాలు:** చేతబడి, బాణామతి, 2012 కలియుగాంతం వంటి అంశాల్లోని గుట్టుమట్లను తేటతెల్లం చేస్తూ రూపొందించే డాక్యుమెంటరీలు.

## 5.0. డాక్యుమెంటరీ

**నిర్మాణదశలు:** డాక్యుమెంటరీల నిర్మాణంలో ప్రధానంగా మూడు దశలను పేర్కొనాలి.

5.1. **నిర్మాణ పూర్వదశ :** ఈ దశలో ఇతివృత్తం ఎంపిక. సంబంధిత అంశంపై పరిశోధన. కథకు అనుగుణమైన రాత ప్రతి (స్క్రిప్టు) సిద్ధం చేసుకోవడం, నటీనటులు, సాంకేతిక నిపుణులు, చిత్రీకరణ జరపాల్సిన ప్రదేశాల ఎంపిక. వ్యయ అంచనాలు (బడ్జెట్) వంటివన్నీ పూర్తిచేస్తారు. డాక్యుమెటరీ నిడివి, పాత్రలు, ప్రదేశాలను అనుసరించి షాట్ డివిజన్ కూడా ఈ దశలోనే లిఖిత పూర్వకంగా పూర్తి చేస్తారు.

5.2. **నిర్మాణదశ :** సాంకేతిక పరికరాలు, నటీనటులను ఎంపిక చేసిన ప్రదేశానికి తరలించడం, కథానుగుణంగా చిత్రీకరణ పూర్తి చేయడం ఈ దశలో ఉంటుంది. డాక్యుమెంటరీలు అంటే వాస్తవిక చిత్రాలు అందువల్ల సాధ్యమైనంత సహజత్వం ఉట్టిపడేలా చూసుకోవాలి.

5.3. **నిర్మాణాంతర దశ :** ఇది చాలా కీలకమైన దశ. చిత్రీకరణ జరిపిన దృశ్యాలను కథానుగుణమైన రీతిలో దృశ్యరచన (స్క్రీన్ ప్లే)లో ఒదిగిపోయేలా ఎడిట్ చేయాలి. తగిన నేపథ్య వ్యాఖ్యలు, సంగీతం, అవసరమైన సందర్భాల్లో గ్రాఫిక్స్ను చేర్చాలి. ఆ తర్వాత మాస్టర్ కాపీని సిద్ధం చేసుకోవాలి.

## 6.0. స్క్రీన్ ప్లే, షాట్ డివిజన్ మెలకువలు:

డాక్యుమెంటరీల నిర్మాణంలో స్క్రీన్ ప్లే, షాట్ డివిజన్ చాలా ప్రాముఖ్యం వహిస్తాయి. పూర్వదశ, నిర్మాణ దశల్లో అంతర్భాగంగా ఉండే ఈ ప్రక్రియలను సమర్థుడైన దర్శకుడు అత్యంత నైపుణ్యంతో వినియోగించుకోవడం ద్వారా ఆయా డాక్యుమెంటరీలను రక్తి కట్టించగలుగుతాడు.

ఉదాహరణకు ఎన్టీరామారావు జీవిత చరిత్రపై ఎవరేని 20 నిముషాల డాక్యుమెంటరీ నిర్మించదలిస్తే ఈ కింది రీతిలో ముందుగా సిద్ధం కావల్సి ఉంటుంది. ఎన్టీయార్ జీవితాన్ని జననం మొదలు మరణం వరకూ నాలుగు దశలుగా తీసుకోవాలి. బాల్యం, విద్యాభ్యాసం, తొలి ఉద్యోగ దశ మొదటి దశలోకి వస్తాయి. ఇక సినీ నట జీవితం రెండో దశ. కుటుంబ జీవితం, రాజకీయ రంగ ప్రవేశం నుంచి మరణం వరకూ మూడు, నాలుగు దశలు.

మొదటి దశలో ఎన్టీయార్ పుట్టిన ఊరు, చదువుకున్న పాఠశాల, కళాశాల వంటివి వస్తాయి. ఆయనతో చదువుకున్న సహాధ్యాయులు ఎవరేని బ్రతికి ఉంటే వారి వ్యాఖ్య (సౌండ్ బైట్)లను కూడా ఒకటి రెండు తీసుకోవచ్చు. మొత్తం డాక్యుమెంటరీలో ఈ దశ ఒకటిన్నర నిముషానికి మించకూడదు. రెండో దశ నట జీవితం చాలా ముఖ్యం. ఆయన సినీ రంగ ప్రవేశం, ప్రధాన చిత్రాలు, కలిసి పనిచేసిన నటీనటులు, దర్శకులు కొన్ని సౌండ్ బైట్లతో పాటు ప్రధాన చిత్రాల కీలక ఘట్టాల వంటి అంశాలతో రెండో దశ డాక్యుమెంటరీ పూర్తవుతుంది. ఇది 7 నిముషాల వరకూ ఉండవచ్చు. మూడో దశ రాజకీయ రంగ ప్రవేశం, విప్లవాత్మక సంస్కరణలు, ప్రజలకు చేరువైన తీరు, జాతీయ రాజకీయాల్ని తన చుట్టూ తిప్పుకున్న వైనం వంటి అంశాలపై నేపథ్య వ్యాఖ్యతో పాటు దృశ్యాలు, కొందరు రాజకీయ విశ్లేషకుల బైట్లతో ఈ కథనం నడపాలి. ఇది పది నిముషాల వరకూ ఉండవచ్చు. ఇక చివరి దశ. ఎన్టీయార్ కుటుంబ జీవితం. తొలి భార్య అసువులు బాయడం, లక్ష్మీపార్వతి పరిచయం, పిల్లల వివరాలు ఇతర ఆసక్తికర అంశాలతో సహా ఆయన మరణం వరకూ నడపవచ్చు. ఈ దశ రెండు నిముషాలలోపు ముగుస్తుంది.

## 7.0. డాక్యుమెంటరీ నిర్మాణానికి అనువైన అంశాలు

మీ ఊరు / ప్రాంతంలో ఉన్న సామాజిక సమస్య
ప్రజా సమస్యలు
వింద ఆచారాలు
కులం కట్టుబాట్లు దుష్ట సంప్రదాయలు
వ్యక్తుల విజయగాథలు
చిన్న వర్గాల జీవన విధానాలు
ప్రభుత్వ పథకాల అమలు, తీరుతెన్నులు
స్వయం సహాయక సంఘాల పనితీరు
రైతుల విజయగాథలు
నీళ్ళు కూడా వెళ్ళలేని పల్లెలు
పెద్ద ఎత్తున జరిగే తిరునాళ్ళు
మీ ఊరు / ప్రాంతంలోని క్రీడలు

**గమనిక:** మీరు కోర్సులో భాగంగా సమర్పించవలసిన డాక్యుమెంటరీ కనీసం ఎనిమిది నిముషాల వ్యవధి తక్కువ కాకుండా వుండాలి. వార్షిక పరీక్షలు పూర్తయిన 15 రోజుల లోపల సి.డి.ని దూరవిద్యాకేంద్రానికి సమర్పించాలి.

★★★

## అసైన్ మెంట్స్ కు సంబంధించి ఎం.ఎ. కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం

## మొదటి సంవత్సరం (బ్యాక్ లాగ్) విద్యార్థులకు సూచనలు

✓ ప్రతి అసైన్ మెంట్కు 20 మార్కులు కేటాయించబడినవి. ఐదు అసైన్మెంట్లకు కలిపి మొత్తం 100 మార్కులు.

✓ అసైన్మెంట్లు సమాధానాలు పాఠ్య సామగ్రి మరియు ఇతర సంబంధిత పుస్తకాలు, ఆర్టికల్స్ తదితర విషయపరిశీలన చేసి వివరంగా స్వదస్తూరితో రాసి పేపరు వారీగా విడివిడిగా సమర్పించవలెను. జిరాక్స్ ప్రతులు, డి.టి.పి. చేసిన ప్రింట్లు అంగీకరించబడవు.

✓ ప్రతి అసైన్మెంట్ పై అభ్యర్థి పేరు, రిజిస్ట్రేషన్ నెంబరు, పేపరు పేరు, కోర్సు, సంవత్సరం విధిగా పేర్కొనాలి.

✓ పూర్తిచేసిన అసైన్మెంట్స్ తేది:3 1.10.2020 సాయంకాలం5.00 లోపుగా డైరెక్టర్, దూరవిద్యా కేంద్రానికి సమర్పించాలి. గడువుతేది ముగిసినతరువాత అస్మైన్మెంట్లు ఎట్టిపరిస్థితుల్లోనూ స్వీకరించ బడవు.

✓ అసైన్మెంట్లు సమర్పించనట్లయితే గైరుహాజరుగా పరిగణించబడుతుంది.

✓ అసైన్మెంట్లు సమర్పించేటప్పుడు ప్రతి అసైన్మెంటుకు బ్రౌన్ షీటు / స్పైరల్ బైండ్ / బౌండు చేయించి దాని మీద విద్యార్థి పేరు, హాల్ టికెట్ నెంబరు, అడ్మిషన్ నెంబర్లు రాసి పంపించవలసి ఉంటుంది.

### పేపర్ -1:: కమ్యూనికేషన్ సిద్ధాంతం, పరిచయం, పత్రికల చరిత్ర

**గమనిక: కింద పేర్కొన్న ప్రశ్నలకు 300 పదాలు తగ్గకుండా సమాధానాలు రాయండి.**

I. మాస్ కమ్యూనికేషన్ ను వివరించి దాని విశిష్ఠ లక్షణాలను చర్చించండి.

II. మీడియా ప్రేక్షకులంటే ఎవరు? వారిని వర్గీకరించవలసిన అవసరమేమిటో వివరించండి.

III. మీడియా, ప్రజాభిప్రాయానికి గల సంబంధాన్ని వివరించే ఏవైనా రెండు నమూనాలను వివరించండి.

IV. మీడియా ప్రపపంచీకరణ అంటే ఏమిటో వివరించి దాని ప్రభావం భారత మీడియా వ్యవస్థ పై ఏ విధంగా ఉందో చర్చించండి.

V. తొలినాటి తెలుగు పత్రికలలో సామాజికాంశాలపై సామాన్యుని భాషలో చర్చ ఏ విధంగా జరిగిందో వివరించండి.

VI. వార్త సంస్థల ఆవిర్భావ వికాసాలను వివరించండి.

VII. నవకల్పికల వ్యాప్తి నమూనాను చర్చించండి.

VIII. మనదేశ మీడియా రంగాన్ని శాసిస్తున్న వర్గాలను పేర్కొని అవి వార్త రూపకల్పనను ఏవిధంగా ప్రభావితం చేస్తున్నాయో చర్చించండి.

IX. ఏ కమ్యునికేషన్ నమూనా మానవ కమ్యూనికేషన్ ని ప్రతిబింబిస్తుందో వివరించండి.

X. మనదేశంలో వార్త సంస్థల చరిత్రలో ముఖ్య ఘట్టాలను పేర్కొనండి.

## పేపర్ -2 :: ఎడిటింగ్, మీడియా చట్టాలు

**గమనిక: కింద పేర్కొన్న ప్రశ్నలకు 300 పదాలు తగ్గకుండా సమాధానాలు రాయండి.**

I. భారతరాజ్యంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులనే పేర్కొంటూ పత్రికా స్వాతంత్ర్యానికి గల ప్రాముఖ్యతను వివరించండి.

II. పరువు నష్టం అంటే ఏమిటి? పత్రికా రచయితలు దానికి ఎలా బాధ్యులవుతారు వారికి లభించే రక్షణలేంటి?

III. 1955 సంవత్సరపు వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని జర్నలిస్టుల పాలిటి కల్పవృక్షం అనడాన్ని చట్టనిబంధనల దృష్ట్యా సమర్థించండి.

IV. ప్రెస్ కౌన్సిల్ నిర్మాణం, పనితీరు, విధుల గురించి తెలపండి.

V. ఎన్నికల్లో విజయం సాధించే దిశగా మాత్రమే కొన్ని పార్టీలు పత్రికలను నిర్వహిస్తోన్న తీరు సమర్థనీయమా? చర్చించండి.

VI. సంపాదక విభాగం వ్యవస్థను, వివిధ దశలలో పనిచేసే సిబ్బంది విధులు, బాధ్యతలను విశదీకరించండి.

VII. సామాజిక బాధ్యతా సూత్రాన్ని వివరించి, ఎడిటింగ్ లో దానికి గల స్థానాన్ని వివరించండి.

VIII. వార్తను అర్థవంతంగా తీర్చిదిద్దడానికి చేయవలసిన పని ఏమిటి?

IX. తెలుగు పత్రికల్లో శీర్షికకుండే ప్రాధాన్యాన్ని వివరించండి.

X. ఆఖరు కాపలదారు అని పిలవడం ఎంతవరకు సమంజసమో వివరించండి.

## పేపర్ -3 :: రిపోర్టింగ్, ఫీచర్, సంపాదకీయ రచన

**గమనిక: కింద పేర్కొన్న ప్రశ్నలకు 300 పదాలు తగ్గకుండా సమాధానాలు రాయండి.**

I. వార్తను నిర్వచించడం కన్నా గుర్తించడమే సులభమని ఎందుకు అన్నారు.

II. వార్త ప్రాధాన్యాలు అంటే ఏమిటి? సోదాహరణంగా వివరించండి.

III. లీడ్ అంటే ఏమిటి? లీడ్ రకాలు వివరించండి.

IV. రిపోర్టింగ్ ఏయే సూత్రాలకు లోబడి వుండాలి.

V. రిపోర్టర్ కి ఆదర్శ ప్రాయ ప్రవర్తన ఎందుకవసరం?

VI. వార్త సేకరణలో పద్ధతులు, తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించండి.

VII. వార్త ప్రతిక ఫీచర్ పేజిలో ప్రచురించడానికి ఎవరైనా సెలబ్రిటిని ఇంటర్వ్యూ చేయడానికి ఎలా సన్నదమవుతారో తెలపండి?

VIII. పత్రికా ప్రకటనలోని ముఖ్య విషయాలను ఎట్లా వెలికితీస్తారు?

IX. వార్తా ఆధారాలు రిపోర్టర్స్ కు ఎంత ముఖ్యమో వివరించండి?

X. పరిశోధనాత్మక రిపోర్టింగ్ అంటే ఏమిటి? పరిశోధనాత్మక వార్త రచనలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించండి.

## పేపర్ - 4 :: తెలుగు భాష, నిర్మాణం, శైలి

**గమనిక: కింద పేర్కొన్న ప్రశ్నలకు 300 పదాలు తగ్గకుండా సమాధానాలు రాయండి.**

I. జాతీయభాష, అధికార భాష వివరించండి.

II. భాషకు సమాజానికి గల సంబంధాన్ని తెలపండి.

III. భాషకు, రాజకీయానికి గల సంబంధాన్ని తెలపండి.

IV. ప్రసారమాధ్యమాల భాషా లక్షణాలను వివరించండి.

V. తెలుగులో ప్రాంతీయ, సామాజిక మాండలికాలను వివరించండి.

VI. తెలుగులో పారిభాషిక పదకల్పనలోని తీరుతెన్నులను వివరించండి.

VII. తెలుగు పత్రికలలో వాక్య రీతులను విశ్లేషించండి.

VIII. అనువాదంలో పాత్రికేయులు ఎదుర్కొనే భాషా సమస్యలను వివరించండి.

IX. ఇంటర్నెట్ లో లభించే తెలుగు, ఇంగ్లీషు నిఘంటువులను వివరించండి.

X. కావ్యశైలి, వ్యవహార శైలి గురించి రాయండి.

## పేపర్ -5 :: రేడియో, టెలివిజన్, సినిమా

**గమనిక: కింద పేర్కొన్న ప్రశ్నలకు 300 పదాలు తగ్గకుండా సమాధానాలు రాయండి.**

I. భారతదేశంలో రెడియో ఆవిర్భావ వికాసాలను తెలపండి?

II. టెలివిజన్ పరిశ్రమలో మొదటి 15 సంవత్సరాలు చోటు చేసుకున్న పరిణామాలను వివరించండి.

III. భారతదేశ ప్రసార వ్యవస్థ నియంత్రణ స్వరూప స్వభావాలను విశదీకరించండి.

IV. వార్తల కవరేజిలో వాడే సాంకేతిక పరిజ్ఞానంలో వచ్చిన అధునాతన మార్పుల గురించి చర్చించండి.

V. పబ్లిక్ ప్రసార వ్యవస్థను వివరించండి.

VI. పిల్లల కోసం (10-13 సం.లు) సైన్సు పై కదంబ కార్యక్రమం స్క్రిప్టు రాయండి.

VII. ప్రీ ప్రొడక్షన్ లో అతి ముఖ్యమైన కార్యకలాపాలు ఏవి?

VIII. టెలివిజన్ రచనలో పాటించవలసిన ముఖ్యమైన నియమాలను వివరించండి.

IX. సినిమా సమీక్షకు విమర్శకు గల తేడాలను ఉదాహరణలతో వివరించండి.

X. స్వాతంత్ర్యానంతర చిత్ర పరిశ్రమలో సంస్థాగతంగా వచ్చిన ప్రధానమైన మార్పులను చర్చించండి.

★★★

## అసైన్ మెంట్స్ కు సంబంధించి ఎం.ఎ.కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం

## రెండవ సంవత్సరం (బ్యాక్ లాగ్ ) విద్యార్థులకు సూచనలు

- ✓ ప్రతి అసైన్ మెంట్కు 20 మార్కులు కేటాయించబడినవి. ఐదు అసైన్మెంట్లకు కలిపి మొత్తం 100 మార్కులు.
- ✓ అసైన్మెంటుకు సమాధానాలు పాఠ్యసామగ్రి, ఇతర సంబంధిత పుస్తకాలు, ఆర్టికల్స్ తదితర విషయపరిశీలన చేసి వివరంగా స్వదస్తూరితో రాసి పేపరు వారీగా విడివిడిగా సమర్పించవలెను. జిరాక్స్ ప్రతులు, డి.టి.పి. చేసిన ప్రింట్లు అంగీకరించబడవు.
- ✓ ప్రతి అసైన్మెంట్స్ అభ్యర్థి పేరు, రిజిస్ట్రేషన్ నెంబరు, పేపరు పేరు, కోర్సు సంవత్సరం విధిగా పేర్కొనాలి.
- ✓ పూర్తి చేసిన అసైన్మెంట్స్ తేది:3 1.10.2020 సాయంకాలం 5.00 లోపుగా డైరెక్టర్, దూరవిద్యాకేంద్రానికి సమర్పించాలి. గడువు తేది ముగిసిన తరువాత అస్మైన్మెంట్లు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబడవు.
- ✓ అసైన్మెంట్లు సమర్పించనట్లయితే గైరుహాజరుగా పరిగణించబడుతుంది. (ఉత్తీర్ణులు కాలేదని గమనించగలరు)
- ✓ అసైన్మెంట్లు సమర్పించేటప్పుడు ప్రతి అసైన్మెంటుకు బ్రౌన్ షీటు/స్పైరల్ బైండ్/బౌండు చేయించి దాని మీద విద్యార్థి పేరు, హాల్ టికెట్ నెంబరు, అడ్మిషన్ నెంబర్లు రాసి పంపించవలసి ఉంటుంది.
- ✓ అసైన్ మెంట్లు సమర్పించని విద్యార్థులకు 2020 సంవత్సరం వార్షిక పరీక్షల హాల్ టికెట్స్ జారీ చేయబడవు.

### పేపర్ -1:: అడ్వర్టయిజింగ్, సిద్ధాంతం - ఆచరణ

**గమనిక: కింద పేర్కొన్న ప్రశ్నలకు 300 పదాలు తగ్గకుండా సమాధానాలు రాయండి.**

I. అడ్వర్టైజింగ్ భావనను నిర్వచించి, వివిధ రకాల వర్గీకరణలను వివరించండి.
II. అడ్వర్టైజింగ్ ఏజెన్సీలో వివిధ విభాగాలను వాటి విధులను విశదీరించండి.
III. అడ్వర్టైజింగ్ లో నైతిక నియమావళిని పేర్కొనండి.
IV. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడ్వర్టయిజింగ్ లో అనుసరిస్తున్న వినూత్న పోకడలను విశ్లేషించండి.
V. కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (CRS) అడ్వర్టయిజింగ్ను సోదాహరణంగా వివరించండి.
VI. 'సరోగసీ' అడ్వర్టయిజింగ్ గురించి తెల్పండి?
VII. ప్రచురణ రంగంలో వచ్చే ప్రకటనలలో వివిధ అంశాలు వాటి ప్రమాణాలను తెల్పండి.
VIII. అడ్వర్టైజింగ్ పరిశోధన అంటే ఏమిటి?
IX. అడ్వర్టైజ్మెంట్ లకు సెన్సార్ షిప్ అవసరమా చర్చించండి.
X. అడ్వర్టైజ్మెంట్లలో ప్రాంతీయతను ప్రవేశపెట్టడం వలన వాటి విజయానికి దోహదం అవుతుందో లేదో సోదాహరణంగా వివరించండి.

### పేపర్ -2:: ప్రజా సంబంధాలు

**గమనిక: కింద పేర్కొన్న ప్రశ్నలకు 300 పదాలు తగ్గకుండా సమాధానాలు రాయండి.**

I. ప్రజా సంబంధాల ప్రక్రియలో వివిధ దశలను విశదీకరించి, మీకు తెలిసిన ఏదైనా సంస్థ కమ్యూనిటీ సంబంధాల కార్యక్రమాలను వివరించండి.
II. ఉత్తమ ప్రజాసంబంధాల అధికారికి ఉండాల్సిన లక్షణాలను పేర్కొనండి.
III. పత్రికా సమావేశం ఏర్పాటు చేయడానికి తీసుకోవలసిన చర్యలను, జాగ్రత్తలను విశదీకరించండి.
IV. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల క్రింద పనిచేస్తున్న ప్రచార, సమాచార విభాగాల గురించి వివరించండి.
V. అడ్వర్టోరియల్ అంటే ఏమిటి? ఏవైనా రెండు అడ్వర్టోరియళ్ళను సేకరించి వాటిని విశ్లేషించండి.

VI. సంస్థలు ప్రజాసంబంధాలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏ విధంగా వినియోగించుకోవచ్చునో ఉదాహరణలతో తెల్పండి.
VII. పబ్లిసిటీ, ప్రాపగాండ, క్యాంపెయిన్ ల మధ్యగల వ్యత్యాసాలను ఉదాహరణలతో వివరించండి.
VIII. పోలీసు శాఖలో ప్రజాసంబంధాల అధికారిని ప్రభుత్వాలు నియమించాల్సిన అవసరాన్ని తెలియజేస్తూ మీ అభిప్రాయాన్ని తెల్పండి.
IX. హౌస్ జర్నళ్ళ గురించి సోదాహరణంగా వివరించండి.
X. కార్పోరేట్ సంస్థల్లో ప్రజాసంబంధాల పాత్రను వివరించండి.

★★★

## పేపర్ -3:: కమ్యూనికేషన్ పరిశోధన

**గమనిక: కింద పేర్కొన్న ప్రశ్నలకు 300 పదాలు తగ్గకుండా సమాధానాలు రాయండి.**

I. పరిశోధకుడికి ఉండవలసిన లక్షణాలను వివరించండి.
II. పిల్లలపై టెలివిజన్ కార్టూన్ కార్యక్రమాల ప్రభావం ఏవిధంగా ఉందో తెలుసుకోవడానికి సర్వే కొరకు ప్రశ్నావళిని రూపొందించండి.
III. చరాంశాలంటే ఏమిటి? వివిధ రకాల చరాంశాలను వివరించండి.
IV. తెలుగు టెలివిజన్ వార్తా ఛానెల్స్ లో ప్రసారమవుతున్న క్రైం వార్తల విషయ విశ్లేషణ చేయడానికి కావల్సిన పరిశోధన ప్రణాళికను రూపొందించండి.
V. ఏదేని ఇంటర్వ్యూకు వెళ్ళేముందు విలేఖరి ఏ విధమైనటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి? ఇంటర్వ్యూకు ఎలా సిద్ధం కావాలో వివరించండి.
VI. పరిశోధనలో ఊహా ప్రతిపాదన అంటే ఏమిటి? ఏదేని పరిశోధనకు 10 ఊహా ప్రతిపాదనలను సేకరించి వ్రాయండి.
VII. వివిధ రకాల పరిశోధన పద్ధతులను వివరించండి.
VIII. పరిశోధన నివేదికలో ఉండాల్సిన అంశాలను వివరించండి.
IX. శాంప్లింగ్ అంటే ఏమిటి? వివిధ రకాల శాంప్లింగ్ పద్ధతులను వివరించి ఉదాహరణలు వ్రాయండి.
X. ఏదైనా ఒక అంశాన్ని ఎన్నుకుని పరిశోధించడానికి సరియైన పద్ధతిని నిర్వచించి. ఉదాహరణలతో వివరించండి.

## పేపర్ -4:: అభివృద్ధి కమ్యూనికేషన్

**గమనిక: కింద పేర్కొన్న ప్రశ్నలకు 300 పదాలు తగ్గకుండా సమాధానాలు రాయండి.**

I. ఇటీవల తెలుగు పత్రికల్లో ప్రచురితమైన అభివృద్ధి వార్తలను ఐదింటిని సేకరించి వాటిని విశ్లేషించండి.
II. గ్రామీణాభివృద్ధి లో మీడియా ఎలాంటి పాత్రను పోషిస్తుందో వివరించండి.
III. తెలంగాణా ప్రభుత్వం యువతకు, మహిళాభ్యున్నతికి ఏ తరహా పథకాలను ప్రవేశపెట్టిందో పేర్కొనండి.
IV. డామినెంట్ ప్యారడైమ్, న్యూ పారడైమ్ ల మధ్య ప్రత్యేకతల్ని వివశదీకరించండి.
V. ప్రత్యామ్నాయ అభివృద్ధి నమూనాలను వివరించండి. .
VI. గ్లోబలైజేషన్ ప్రభావాన్ని తెలపండి.
VII. అభివృద్ధిలో కమ్యూనిటీ రేడియో పాత్రను వివరించండి.

VIII. మరో అభివృద్ధిలోని భావన ముఖ్య అంశాలను విశదీకరించండి.

IX. డెవలప్ మెంట్ రిపోర్టు కమ్యూనికేషన్ అంటే ఏమిటి.

X. అభివృద్ధి లో NGO ల పాత్రను తెలిపే ఏవైనా రెండు కేస్ స్టడీలను వ్రాయండి.

## పేపర్ -5 :: ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ – కమ్యూనికేషన్ టెక్నాలజీ (ICTs – New Media)

**గమనిక: కింద పేర్కొన్న ప్రశ్నలకు 300 పదాలు తగ్గకుండా సమాధానాలు రాయండి.**

I. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అన్ని ప్రభుత్వ శాఖల వివరాలు సి ఎం డ్యాష్ బోర్డులో పొందుపరచడం పాలనా సౌలభ్యాన్ని ఎంతవరకు పెంచుతుంది.

II. వెబ్ మీడియాలో స్వేచ్ఛ జర్నలిజం సూత్రాలకు భంగం కలిగిస్తున్న వైనాన్ని గురించి రాయండి.

III. ఫిషింగ్ అంటే ఏమిటి? దాని వల్ల వచ్చే ప్రమాధాలేవి?

IV. ప్లాగియారిజం అంటే ఏమిటి? ఇంటర్ నెట్ లో దాని ప్రభావాన్ని వివరించండి.

V. ఆర్ ఎస్ ఎస్ దాని ప్రాధాన్యాన్ని వివరించండి.

VI. పుష్ టెక్నాలజీ, పుల్ టెక్నాలజీల మధ్య భేదాల్ని తెలియజేయండి.

VII. సమాచారాన్ని పంచుకోవడానికి ఇంటర్నెట్ లో ఉన్న అవకాశాలను చర్చించండి. నెట్ ను శోధించి జర్నలిజం లేదా మీడియాకు సంబంధించిన ఉదాహరణలు ఇవ్వండి.

VIII. సోషల్ మీడియా అంటే ఏమిటి? సోషల్ మీడియాను వివిధ రంగాలకు చెందినవారు ఏ విధంగా వినియోగించుకుంటున్నారో చర్చించండి.

IX. మీడియా మెర్జింగ్ అంటే ఏమిటో వివరించి, దాని వివిధ రూపాలను విశదీకరించండి.

X. సైబర్ నేరం అంటే ఏమిటి? వివిధ రకాల సైబర్ నేరాలను ఉదాహరణలతో వివరించండి.

★★★